# 5

## మతశాఖ కాని క్రైస్తవ్యం:

# అది ఏది?

పేతురు, యాకోబు, యోహాను, పౌలు అనేవారివలె ఒకడు కేవలం క్రైస్తవుడై ఉండాలనే పరిశుద్ధమైన కోర్కె కలిగియుండునట్లు ప్రేరేపించడమే ఈ పాఠం యొక్క ఉద్దేశం. అలాటి క్రైస్తవులతో యెరూషలేము సంఘం కూడి ఉంటుంది. క్రైస్తవుని ప్రయాసకు యింతకు మించి యోగ్యమైన గమ్యం లేదు, దేవునికి ఇంతకంటే మరేదీ ఆనందం కలిగించదు. అనేకమంది ప్రజలు దేవుని ఆనందింపజేయ కోరుతున్నారని నేను నమ్ముతున్నాను – అయితే వారు దేవుని ఆనందింపజేయడం కంటె మరేది చేయ కోరరని నా నమ్మకం. వారు చేసే వాటన్నిటిలో తమ పూర్ణ హృదయంతో ప్రభువును వెంటాడగోరు తున్నారని నేను నమ్మడానికి యిష్టపడుతున్నాను. అందువలన, వారు మతశాఖలకు చెందిన క్రైస్తవులుగా ఉన్నట్టయితే, మతశాఖల భావన దేవునికి యిష్టం లేదనే విషయం తెలియనందుననే వారు అలా ఉండియుంటారు. అలాటి హృదయాల కొరకు ఈ పాఠాలు వ్రాయబడ్డాయి.

మొదటి శతాబ్దపు క్రైస్తవులు మతశాఖల భావనకు సంబంధించినవారు కారు అనే వాస్తవాన్ని మనం మరచిపోకుండా ఉందాం. వారు సంఘ సభ్యులైయున్నారు ఎందుకంటె ప్రభువు వారిని దానికి చేర్చాడు. అపొ. 2లో వర్ణింపబడినట్టు వారు మతశాఖలకు చెందని కూడికలు జరిగించారు. దేవుని స్తుతించడానికిని, ప్రార్థించడానికిని వారు కూడుకొన్నారు. రక్షింపబడని ప్రజలను వారు ఆ మీటింగులకు తెచ్చారు. వారు సువార్తను ప్రకటించారు, పాపులను రక్షణలోనికి నడిపించారు. పరిచారకులను నియమించారు, పేదల అవసరాలను తీర్చారు – వాస్తవానికి, సమస్త విధములైన సంఘ కార్యక్రమాలను జరిగించారు – ఎలాటి మతశాఖ భావనకు సంబంధం లేకుండానే సమస్తాన్ని జరిగించారు. వారు కేవలం క్రైస్తవులుగానే జీవించారు, రక్షింపబడిన జనుల సమూహంగా రూపించబడి, రక్షింపబడుతున్నవారిని అనుదినం ప్రభువు వారితో చేర్చుతున్నాడు. రక్షింపబడిన ఈ జనుల సమూహాన్ని "యెరూషలేములోని సంఘము" అని పరిశుద్ధాత్మ పిలిచాడు (అపొ. 8:1; 11:22).

మన గత పాఠంలో, తన శిష్యులను సర్వ సత్యములోనికి నడిపిస్తానని ప్రభువు పరిశుద్ధాత్మను వాగ్దానం చేసినట్టు దైవికమైన రికార్డును మనం పరిశీలించాం. పరలోకంనుండి వచ్చు శక్తితో నింపబడునట్లు వారు యెరూషలేములో వేచియుండ వలసిందిగా ఆయన వారికి ఆజ్ఞాపించాడు. వారు యెరూషలేము వెళ్లి శక్తి కొరకు అక్కడ వేచియున్నట్టు మనం విశ్వాస నేత్రంతో చూచాం. అదేవిధంగా, పరిశుద్ధాత్మ

వారిమీదికి వచ్చి వారిలో ప్రవేశించి, తన పని ప్రారంభించాడు. మతశాఖలకు సంబంధం లేని ఉపదేశకుడుగా – మత శాఖలతో సంబంధం లేని ప్రసంగీకుడైన పేతురు ద్వారా – దేవుని వద్దనుండి వచ్చిన ఆత్మ మతశాఖలు కాని క్రైస్తవ్యాన్ని బోధించాడు, మతశాఖలు లేని క్రైస్తవులను చేశాడు, మతశాఖలు లేని “యెరూషలేములోని సంఘమనే” సంఘాన్ని ఆయన నిర్మించాడు.

మన గత పాఠంలోని చివరి ఆలోచనలను కూడా గుర్తుంచుకో. అక్కడ జరిగిన సంఘ కూడికలవలెనే సంఘ కూడికలను జరిగించేవాడు, ఆ మీటింగులో ప్రకటింపబడిన సత్యాలనే ప్రకటించుతూ, యెరూషలేము మీటింగులోవలె రక్షింపబడినివారిని ఏమి చేయాలని కోరారో దాన్నే కోరుతు మతశాఖ కాని క్రైస్తవ్యాన్ని బోధిస్తూ, మతశాఖలు కాని క్రైస్తవ మీటింగును జరిగించినవాడై ఉంటాడు. పైగా ఆలాటి బోధలను అంగీకరించిన వారు మతశాఖలులేని క్రైస్తవులై ఉంటారు. పరిశుద్ధాత్మ యొక్క పనిని నమ్మకంగా నకలు తీయడం వల్లనే తప్ప వేరే విధంగా మనం మతశాఖలు లేని క్రైస్తవ్యాన్ని పొందలేం. మతశాఖలులేని క్రైస్తవ్యం “ఎలా” వస్తుందంటే యిలాగే: యెరూషలేములోని క్రైస్తవులతో – పరిశుద్ధాత్మను తన పనిలో నమ్మకంగా వెంబడించినట్లయితే, అతడు క్రైస్తవుడు తప్ప మరేమీ కాడు.

బలముగా వీచు గాలివంటి శబ్దంగా పరిశుద్ధాత్మ యెరూషలేములోనికి వచ్చినప్పుడు, అనేక మంది జనులును, క్రీస్తునందు విశ్వాసం లేని అనేకులును అక్కడ గుమికూడారు. ఏభై దినాలకు ముందుగా ఆ గుంపే ఆయనను సిలువకు అప్పగించింది. ఆ పాపుల కూటమిలో జరుగవలసిన మొదటి పని, మహిమా స్వరూపియగు ప్రభువును సిలువ వేసిన ఆ గుంపుకు – వారు నిజంగా దేవుని కుమారుని చంపారని చూపవలసి ఉంది. అందువల్ల పేతురునందు పరిశుద్ధాత్మ ఉపదేశకుడై ఉండి, యేసును గూర్చి ప్రకటించి, దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడైయున్న ప్రభువుగాను, క్రీస్తుగాను ఆయనను స్థాపించాడు. అడ్డు చెప్పలేని వాస్తవములతో యేసు దేవుని కుమారుడని పేతురుచే నిరూపించిన తరువాత, – వారు “సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని” చెప్పించాడు (అపొ. 2:36). పరిశుద్ధాత్మచే నడిపింపబడిన, కాదనజాలని పేతురు యొక్క రుజువులతో వారి హృదయంలోనికి నేర నిర్ణయం స్థాపించబడింది. భారభరితమైన హృదయ పరితాపంతో, హృదయము యొక్కయు, ఆత్మ యొక్కయు విముక్తి కొరకు వారు కేకవేశారు.

మరల, పనిని పరిశీలించడానికి ఆగుదాం. నిజంగా జరిగిందేమి అది ఎలా సాధించబడింది? తప్పకుండా, ఆ మీటింగులో ప్రభావవంతమైన సువార్త ప్రకటన గాక మరేమీ చేయబడలేదని మనం చూచాం. యేసు, తాను ఏమైయున్నట్టు చెప్పుకున్నాడో అదంతా నిజమేననే గొప్ప సత్యాన్ని ప్రతి హృదయంలో స్థాపించడానికి సువార్తికుడు ప్రయాసపడ్డాడు. మరియు దుష్టులైనవారిచేత ఆయనను వారు హత్య చేయించారని; దేవుడు ఆయనను మృతులలోనుండి లేపి, తన కుడి పార్శ్వమునకు ఆయనను హెచ్చించి ప్రభువుగాను, క్రీస్తుగాను నియమించినట్టు వారికి రుజువు చేశాడు. గొప్పగా ఒప్పించే ఆర్గ్యుమెంట్‌తో, వారి హృదయాలు నొచ్చుకునేవరకు ఈ సత్యాన్ని వారిమీదికి

విసిరివేశాడు. ఇదంతా యేసును వారికి బోధించడంతోనే సాధింపబడింది. దీనికి మించి ఏ ప్రయాస, ఏ ప్రయత్నం జరుగలేదు.

ఈ ప్రసంగం వినడానికి ఆ ప్రజలు గుమికూడి వచ్చినప్పుడు, యేసు దేహం సమాధిలో నిద్రిస్తున్నట్టును, ఆయన చెప్పుకున్నవి తప్పైనట్టును, ఆయనను సిలువకు మేకులతో ఏభై దినాలు బిగించడంలో వారే రైటైయున్నట్టును భావించి వచ్చారు. అలా చేయడంలో దేవునికి సేవ చేసినట్టు వారు భావించియున్నారు. అయితే ఆ యథార్థ హృదయాలు ఎంతగా మార్చబడ్డాయో! వారు ఎంతగా దుఃఖపోయారో! పేతురు మాటలాడిన తరువాత అంతా వ్యతిరేకంగానే వారు నమ్మనారంభించారు. అంటే, తన్ను గూర్చి యేసు చెప్పుకున్నవన్నీ సత్యాలేనని, నిజంగా వారు దేవుని కుమారుడైన క్రీస్తును చంపారని, ఆయన తిరిగి లేపబడి సజీవుడైయున్నాడని, దేవుని కుడిపార్శ్వమున ఆయన ప్రభువుగాను, క్రీస్తుగాను నియమింపబడ్డాడని వారు ఒప్పింపబడ్డారు. ఇది వారి విశ్వాసమై ఉండాలి. ఈలాటి దోష నిర్ధారణ వారిని బాధించి ఉండాలి.

ఈ విశ్వాసము, ఒప్పుదల, తన శత్రువుల మధ్యనున్న హృదయ పరితాపమంతటిని ఎరిగియున్న సువార్తికుడు, వేదనతో కూడిన వారి హృదయాలకు సహాయం చేశాడు. వారి బాధనుండి విముక్తి చెందడానికి గాను అతడిలా చెప్పాడు: "మీరు మారుమనస్సు పొందుడి." గనుక, వారి హృదయాలలో తాము ఏమి చేయాలి – అని కేక వేసేలా చేసిన మార్పు – వారిలోనున్న వేదన దుఃఖం అనేవి – మారుమనస్సులో చేర్చబడలేదు. అంతవరకు జరిగిన మార్పంతా, ఆ కేకతో సహా, మారుమనస్సుకు వేరుగాను, వెలుపటను ఉంది. వారిలో జరిగిన మార్పు, మారుమనస్సుకు ముందు రక్షింపబడినవారిలో జరుగవలసిన మార్పైయుంది. దుఃఖ సహితమైన వారి కేకకు పరిశుద్ధాత్మ యిచ్చిన జవాబు ఎంత నిశ్చయమైనదో ఈ వాస్తవం కూడా అంతే నిశ్చయమైనది. వారి వేదన, దుఃఖాలను నివారించడానికి గాను మారుమనస్సు పొందవలసిందిగా వారు చెప్పబడ్డారు. ఇది మతశాఖలకు సంబంధం లేని ఉపదేశంగా మనమెన్నడు మరువకుందుము గాక!

ఈ బాధ మరియు దుఃఖాన్ని కలిగించిన ఆ గొప్ప హేతువేమి? తప్పకుండ, వారి హృదయాలలోనికి గొప్ప మార్పు వచ్చింది. ఈ మార్పు వారికి బాధను దుఃఖాన్ని కలిగించింది. అయితే అది మారుమనస్సుకు ముందుగా వచ్చింది. నిశ్చయంగా, ప్రభువుగాను, క్రీస్తుగాను వారిలోనికి ప్రవేశించిన ఈ విశ్వాసమే ఆ పరిస్థితిని కలిగించింది. అప్పుడు, ఇంతటి విశ్వాసము తప్పక మారుమనస్సుకు ముందు రావాలి మరియు క్రీస్తులోనికి మార్పు జరుగక ముందు ప్రతి సందర్భంలోను మారుమనస్సు రావాలి. నా ఉపదేశంలో మతశాఖల భావం లేకుండాలంటే, మారుమనస్సుకు ముందు ఈ మార్పు రావాలని నేను ఉపదేశించాలి.

వాస్తవంగా, పౌలులోనున్న పరిశుద్ధాత్మ యిదే క్రమాన్ని బోధించాడు: "మీరు దుఃఖపడితిరని సంతోషించుట లేదుగాని మీరు దుఃఖపడి మారుమనస్సు పొందితిరని యిప్పుడు సంతోషించుచున్నాను. ఏలయనగా ఏవిషయములోనైనను మావలన మీరు నష్టము పొందకుండుటకై, దైవచిత్తానుసారముగా దుఃఖపడితిరి. దైవచిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేయును; ..." (2 కొరింథీ. 7:9, 10ఎ).

మనం ఆలోచిస్తున్న జన సమూహంలోని సభ్యులకు నిస్సందేహంగా – వాస్తవానికి, దైవ చిత్తానుసారమైన దుఃఖమే కలిగింది. "మారుమనస్సు పొందుడని" పేతురు వారికి తెలియజేశాడు. ఇది పరలోకము యొక్క క్రమం.

దీన్ని పఠించే ప్రతి పాఠకుని ఎదురుగా కూర్చుండి, ఈ సంగతులను గూర్చి "ఇష్టాగోష్టిగా" ముచ్చటించాలని నేను కోరుకుంటాను. లోకము యొక్క రక్షణకొరకు ప్రభువు యొక్క పరిశుద్ధులు ఆది క్రైస్తవులవలె – అంటే, "ఏకహృదయమును ఏకాత్మయు గలవారై"యుండడం అవసరం (అపొ. 4:32). మన మధ్య భేదములు లేకుండాలి. "నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు" (యోహాను 17:21సి), అని ప్రభువు తండ్రికి ప్రార్థించినట్టు జరగాలంటే, మనమందరం ఏక మనస్సు, ఏక తాత్పర్యం గలవారమై ఉండాలి.

క్రీస్తు ప్రజల యొక్క మతశాఖలు కాని కూడికను న్యాయంగా పరిశీలించడానికి ప్రయత్నిస్తున్నా. నిజంగా, ఈ మీటింగు విషయమైన పరిశుద్ధాత్మ రికార్డు స్పష్టంగా ఉంది. యథార్థ హృదయులు సమ్మతించలేని ఏ ఒక్క చోటును కూడా నేను అక్కడ చూడలేకున్నాను. ఆ శిష్యులు ఉన్నట్టు ఉండడానికి సంతోషించి, వారు చేసినట్టే చేయడానికి పూనుకుంటే, ఆత్మ సంబంధమైన ఈ వాస్తవాల విషయంలో మన మధ్య అసమ్మతి కలుగుతుందని అనుకోను.

అయితే, మనలో ఎవరికైనా తన సొంత ఉపదేశం ఉన్నట్టయితే, లేక వేరొకని ఉపదేశం ఉన్నట్టయితే, మరియు సహోదరుల ఐక్యతకంటెను, మన ప్రభువు యొక్క సత్యం కంటెను, మనం ఈ సిద్ధాంతాన్ని ప్రేమించినట్టయితే, మన సిద్ధాంతాన్ని సపోర్టు చేయడానికి దైవ గ్రంథంలో ఏదో ఒకదానిని నిశ్చయంగా మనం కనుగొంటాం. ఒకడు మతశాఖతో ముడివేసికొని, ఆ ముడితోనే తాను కొనసాగాలని తీర్మానించుకొన్నట్టయితే, కేవలం మతశాఖల బోధ అతని మార్చలేదు. పరిశుద్ధాత్మచే నడిపింపబడిన ఈ మీటింగు తమ హృదయాలలో బలీయంగా పని చేయాలని సత్యాన్ని సహృదయంతో వెదకే వారికందరికి మనఃపూర్వకంగా విన్నవించుకొంటున్నాను. దేవుని వాక్యాన్ని వెంటాడుటలో జ్ఞానియైనవాని భావాన్ని దయతో పంచుకో:

> నీ కన్నుల యెదుటనుండి వాటిని తొలగిపోనియ్యకుము నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము. దొరికినవారికి అవి జీవమును … నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము. … నీ కన్నులు ఇటు అటు చూడక సరిగాను నీ కనురెప్పలు నీ ముందర సూటిగాను చూడవలెను. నీవు నడచు మార్గమును సరాళము చేయుము అప్పుడు నీ మార్గములన్నియు స్థిరములగును. నీవు కుడితట్టుకైనను ఎడమతట్టుకైనను తిరుగకుము నీ పాదమును కీడునకు దూరముగా తొలగించుకొనుము (సామెతలు 4:21-27).

మరల, యెరూషలేములోని ఆ మీటింగును పరిశీలించడానికి కదలిపోదాం. ఇలా బాధనొంది దుఃఖపడుతున్న ఆత్మలకు యిలా చెప్పబడింది: "–మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము

పొందుడి ...” (అపొ. 2:38). దేవుని కుమారుని హత్య చేసి భయంకరమైన పాప భారంతో బాధింపబడుతున్న వారి హృదయ వేదననుండి విముక్తి గావించడానికి ఈ జవాబు యివ్వబడిందని గుర్తుంచుకో. వారి హృదయాల మీద బహు భారంగా ఉన్న పాపం యిదే. అలా చేసినందుకు వారు చాలా దుఃఖంలో మునిగిపోయారు. వారు దాన్ని దిద్దుకొనడానికి సిద్ధంగా, హృదయ పూర్వకంగా సిద్ధపడియున్నారు – అయితే అది ఎలా దిద్దబడుతుంది? “మేము ఏమి చేయాలి?” అనేది వారి హృదయపు ఘోషయై ఉంది (అపొ. 2:37బి). అలాటి భయంకరమైన పాపంనుండి వారిని తప్పించి రక్షించగలిగింది ఏదైనా ఉంటుందో లేదో వారికి ఆశ్చర్యంగానే ఉంది. జవాబు “మారుమనస్సు పొందండి” అని వచ్చింది. క్రీస్తు ప్రభువుకు మిమ్మును మీరు లోబరచుకొనండి, “ఆయన చిత్తాన్ని మీదిగా చేసికొనండి. తమ కొరకని ఏమీ మినహాయించుకోకుండ ఆయన వైపు మరలండి” అన్నట్టు పేతురు తెలియజేశాడు. “పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు” (అపొ. 2:38).

పరిశుద్ధాత్మ ఈ జవాబు యివ్వడంలో, క్షమాపణ యొక్క షరతులు, లేక ఆ హృదయాలలోనుండి దోషము నివారించబడడం చేర్చియున్నట్టు హృదయ పూర్వకంగా మనమందరం ఏకీభవిస్తాం. ఈ జవాబునందలి షరతులతో సమ్మతించి ఎక్కడో విముక్తి, దోషంనుండి విడుదల, మరియు క్షమాపణ వారు కనుగొంటారు. అయితే మారుమనస్సు పొందేవరకు ఈ దోష నివారణ జరుగలేదని నిశ్చయంగా మనకు తెలుసు. తమ కొరకంటూ దేనిని మిగల్చుకోకుండ క్రీస్తుకు తమ్మును తాము సమర్పించుకొన్నప్పుడు, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మం పొందవలసిందిగా వారు చెప్పబడ్డారు. (విచారణ చేస్తున్నవారి హృదయంలో ఈ విషయమే భారంగా ఉన్నా) ఆ రికార్డు అంతటిలో పాప నివారణ లేక క్షమాపణ అనేది ప్రస్తావించబడింది ఈ ఒక్క సమయంలోనే. ఈ ఒక్కసారి, పరితాపంతో కూడిన ఆ హృదయాలు “పాపక్షమాపణ నిమిత్తము” బాప్తిస్మం పొందమని చెప్పబడ్డాయి. ఇక్కడ బాప్తిస్మం పొందమని దేనికొరకు వారు చెప్పబడ్డారో అక్కడికి వారు అంతకు ముందే వచ్చే లేక చేరే అవకాశముంటుందా. తప్పక లేదనుకో. పైగా, ఈ హృదయాలు బాప్తిస్మం తరువాతనే పరిశుద్ధాత్మ అను వరమును పొందునట్టు వాగ్దానం చేయబడ్డాయి.

రికార్డు యిలా అంటుంది: “కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి” (అపొ. 2:41). ఆ దినములలో “ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము రక్షణ [పొందినవారితో] చేర్చుచుండెను” (అపొ. 2:47). ఆ ప్రజలు దేవుని సంఘంగా సమకూర్చబడినట్టు వారు అందులో సభ్యులైనట్టు మనం చూచాం. ఎందుకంటె, వారు అంతవరకు – అప్పుడు చేర్చబడలేదు. ఈ మూడు వేలమంది బాప్తిస్మం పొందిన తరువాతనే చేర్చబడ్డారు – మరియు వారు దానితో చేర్చబడినప్పుడు దేవుని సంఘ సభ్యులయ్యారు.

మతశాఖలకు సంబంధంలేని ఆ కూడికలో, జనులు విశ్వసించాలని (“రూఢిగా తెలిసికోవాలని”), మారుమనస్సు పొందాలని, పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందాలని

లేఖనాలు స్పష్టంగా తెలిపాయి. బాప్తిస్మం పొందినవారిని రక్షింపబడిన శిష్యుల సంఖ్యతో చేర్చినట్టును, బాప్తిస్మము తరువాత వారు పరిశుద్ధాత్మ అను వరము పొందినట్టును లేఖనాలు తేటగా ఉన్నాయి. ఈ ముఖ్యమైన వాస్తవాలను యథార్థమైన హృదయం సరిగా తూస్తుంది.

"పాపక్షమాపణ నిమిత్తము" అనేదానిలో "నిమిత్తము" అనేదాని భావాన్ని ఆలోచించడం మరోసారికి ఉంచాం. ఏదియెలాగున్నా, యింతదనుక మనం యిప్పటికి తీర్మానం చేశాం: మతశాఖలు లేని మీటింగులో ప్రజలు ఏమి నమ్మవలసిందిగా బోధింపబడ్డారో దానిని నేడు ఉపదేశించేవారు బైబిలు మాటలలోనే చదువవచ్చు. అతడు మతశాఖకు సంబంధం లేనివాడైయున్నట్టు తానే నిశ్చయముగా తెలిసికోవచ్చు. తాను నిజంగా దేవుని సంఘమునే నిర్మిస్తున్నట్టు అతడు ఎరుగవచ్చు. అప్పుడు, అతడు ఏమి బోధిస్తాడు? యేసు ప్రభువనియు క్రీస్తనియు ప్రకటిస్తాడు, దైవచిత్తానుసారమైన దుఃఖం నిమిత్తం దీనిని విశ్వసించుడని ఉపదేశిస్తాడు. అలా విశ్వసించి తత్ ఫలితంగా దుఃఖించుతున్నవారిని మారుమనస్సు పొందడానికి పిలుపునిస్తాడు. అలా విశ్వసించి, దుఃఖపడి మారుమనస్సు పొందినవారిని పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మం పొంద మంటాడు. అట్టివారు పరిశుద్ధాత్మ అను వరం అనుగ్రహింపబడతారనే దేవుని వాగ్దానాన్ని వారికి అందించి, వారు విధేయులైనప్పుడు దేవుని సంఘానికి చేర్చబడతారని వారికి తెలియజేస్తారు. అలాటి ఉపదేశకుడు కేవలం పేతురువంటి క్రైస్తవుడును, సువార్తికుడునై ఉంటాడు. అలా క్రీస్తు వద్దకు తేబడినవారు, ఆ తొలి మూడు వేలమంది క్రైస్తవులను పోలినవారై ఉంటారు. ప్రభువు ఏ సంఘంతోనైతే రక్షింపబడినవారిని చేర్చాడో, వారు ఆ దేవుని సంఘములో సభ్యులైయుంటారు.